Regd. No.
H. NL 18
సంపుటి: 56
సంచిక: 31

జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపాదకులు : నెల్లూరు శ్రీరామమూర్తి

2-8-85
శుక్రవారం
14 పేజీలు
75 పైసలు.

కారంచేడును నీరు కార్చబోతున్నారా?

కారంచేడులో అగ్రకులం దూస్వాములు హరిజనులపై ఏకపక్షంగా చేసిన దాడిని ఆగ్రహ సంఘర్షణగా చిత్రీకరించి విదేశాలను విడుకొన్నదానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది. కారంచేడులో హరిజనులపై జరిగినది పూర్తిగా దౌర్జన్యమేనని లోకమంతా గొంతెత్తి ఘోషిస్తుండగా రాష్ట్ర ప్రభుత్వ సమాచారశాఖ మాత్రం దానిని వర్గ ఘర్షణగా పేర్కొంటూ అందుకు సంబంధించిన వార్తలను పత్రికా కార్యాలయాలకు పంపుతున్నందువల్ల పలువురు ఇటువంటి సందేహాలను వెల్లడిస్తున్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ, హరిజన సంక్షేమ శాఖ మంత్రిణి శ్రీమతి ప్రతిభాభారతిని ఇటీవల విలేకరుల గోష్ఠిలో ఈ విషయం అడిగితే ఆమె నుంచి సరైన సమాధానం రాకపోవడం గమనార్హం; ఇదిలావుండగా మొగుడ్ని కొట్టి మొగసాలకెక్కినట్లు కారంచేడు దూస్వాములంతా కారంచేడు సంఘటన సమితిగా ఏర్పడి జరిగినదానిని గొడవలు కొందరుగా చిత్రీకరిస్తున్నారని కోరుతూ వేదింపుతు. దుర్గాకేశ దూస్వాములే గ్రామంవిడిచి పారిపోయారని పత్రిక ప్రకటనలు జారీ చేశారు, అసలు ఈ సంఘటన [illegible] ఏర్పడి దేవి ప్రసాద్ అనే [illegible] యువకుడు హరిజనులు [illegible] వినియోగించే కుంట నీళ్ళు తీసుకొని కుంట గట్టుపై గేదెను కడిగాడని అవిటిగా కడిగిన నీరు తిరిగి కుంటకి రావడంవల్ల హరిజనులు దానిని పెద్దగా

మా హైదరాబాదు విలేఖరి

చిత్రీకరించారని వారా ప్రకటనలో పేర్కొన్నారు.

ఇందువల్ల జరిగినదానిని అతిచిన్న సంఘటనగా చిత్రీకరిస్తూ వివాదమును [illegible] యని ఇక్కడ రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు. యు. పి. లోని [illegible]లో హరిజనులపై జరిగిన అత్యాచారాలు, కేంద్ర హోంమంత్రి శ్రీమతి రాందులారీ సిన్హా కారంచేడు పర్యటన సందర్భంగా [illegible] కారంచేడు [illegible] తెలుగుదేశం [illegible] చేస్తున్న [illegible] కుంట తోడై ట్లు [illegible] యక చర్యలు తీసుకోవడంలో, [illegible] ప్రభుత్వం [illegible] అకర్తవ్యాన్ని విమర్శిస్తుందని శ్రీమతి సిన్హా గుంటూరు, హైదరాబాదులలో ప్రకటించారు. దాడిచేసినవారెవరో హరిజనుల పేర్లతోసహా చెబుతున్నందువల్ల పోలీసులు కోర్టులో కేసుపెట్టాలని ఆమె కోరగా ప్రభుత్వం ఇవ్వలేదని ఆమె ప్రకటించారు. శ్రీమతి సిన్హా ప్రకటనలవల్ల పెద్ద గందరగోళం చెలరేగుతున్నది. అయితే ఆమె ఆ ప్రకటనలు చేయడానికి గల పూర్వరంగం గురించి ఎవరూ పట్టించుకోవడంలేదు. కారంచేడులో స్థానిక కాంగ్రెస్ నాయకుడు, పర్చూరు శాసనసభ్యుడు శ్రీ [illegible] తెలుగుదేశం నాయకుల [illegible] ప్రవర్తించి [illegible] కారంచేడుకు [illegible] కొన్ని పత్రికల వార్తలు వెల్లడిస్తున్నాయి. [illegible] శ్రీ [illegible] గాంధీని కూడా వారు విందు-దినట్లు తెలుస్తున్నది.

తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీ ఉపేంద్ర ప్రధానిని కలసుకొని [illegible] ప్రయత్నం మంచి శ్రీ వెంగళరావును వివరించవలెయాలని అర్థించగా ఆయన [illegible] ఇటువంటి సంఘటనలవల్ల రాజకీయపార్టీలు ఏకపక్షంగా వ్యక్తంచేస్తూనే ఉంటాయని వాటి గురించి పట్టించుకోవద్దని చెప్పినట్లు తెలిసింది. మొత్తంమీద కారంచేడు సంఘటన రాష్ట్రంలో నేకాదు దేశంలో అన్నివర్గాలవారి దృష్టిని ఆకర్షిస్తున్నది. అయితే ఈ సమస్యపై కాంగ్రెస్ మాత్రం ఒంటరిగా పోరాడుతున్నది. ఆగస్టు 12వ తేదీ ప్రారంభమయ్యే శాసనసభ సమావేశాలలో కారంచేడు సంఘటన ప్రాముఖ్యం వహించవచ్చునట్లు తెలుస్తున్నది. —

ఐదు కోర్కెలు...

ఈ సందర్భంలో, ప్రత్యేకించి [illegible] తో కారంచేడు హరిజనులు సంతృప్తి పడాలి, వారు కోరుతున్న ఐదు అంశాలను వెంటనే అంగీకరించి వాటిలో ప్రభుత్వం పట్ల విశ్వాసం ఏర్పడుతుందని కారంచేడు,చీరాల సందర్శించివచ్చిన శ్రీ ఎల్. జనార్దనరెడ్డి నెల్లూరు వద్దలో చెప్పారు.

1) స్థానిక ఆర్. డి. ఒ.; డి. ఎస్.పి., సి. ఐ. వగైరా అధికార్లను వెంటనే మార్చాలి. 2) సి. బి. ఐ. చేత దర్యాప్తు జరిపించాలి, 3) న్యాయవిచారణ సుప్రీంకోర్టు జడ్జిచేత జరిపించాలి, 4) దాడికి గురైనవారిని ఆ [illegible] చేయాలి. 5) బాధితులకు చీరాల వద్ద పునరావాసం ఏర్పాటు చేయాలి. ఇవీ ఆ ఐదు కోర్కెలు.

ప్రపంచమంతా తిరిగి కోవూరు వస్తూంది, ట్రాక్టర్లలో మేటి మిట్సుబిషి

ఆగస్టు 3 తేదీ శనివారం
ఉదయం 10 గం॥కు ప్రదర్శన



ఆధునిక వ్యవసాయరంగంలో
అద్భుత పరికరంగా ప్రపంచవ్యాప్త
ప్రశంసలందుకొన్న
అత్యాధునిక మినీ ట్రాక్టర్

మిట్సుబిషి శక్తి
ఎమ్ టి 180 డి

ప్రదర్శన కోవూరులో జరుగుతుంది.
జపాన్ నిపుణులు ట్రాక్టర్ ప్రయోజనాలు
రైతులకు వివరిస్తారు.
ఆసక్తి కల్గిన రైతులు
మమ్మల్ని సంప్రదిస్తే,
ప్రదర్శనాక్షేత్రానికి తీసుకొని పోగలము

ఇండస్ట్రియల్స్ డీజెల్స్ ప్రై లి.
ఆర్.ఆర్. స్ట్రీట్-నెల్లూరు.
ఫోన్ : 3436, 3445

హైస్కూలు భవనాలలో చెన్నూరుకు పెద్ద వాటా!

40 లక్షల 88 వేల రూపాయలు

80 హైస్కూలు భవనాలకు; 18 లక్షల రూపాయలు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల భవన నిర్మాణానికి; గండిపాళెం, తుమ్మలపెంట రెసిడెన్షియల్ పాఠశాలల భవనాలకు 16 లక్షల రూపాయలు; 60వేలు తూర్పు ఆత్మకూరు ఉర్దూ పాఠశాలకు కేటాయించినట్లు జడ్ పి చేర్మెన్ డాక్టర్ రాంచెన్నయ్యగారి సంతకంతోవున్న పత్రికా ప్రకటన తెల్పుతుంది

అవికాక వింజమూరు సమితిలోని చర్లోపల్లిపాళెం, పామయిపేట, సిద్ధన కొండూరు; కావలి సమితిలోని జమ్మలపాళెం; గూడూరు సమితిలోని ఒడూరు, చోటుపాళెం; వెంకటాచలం సమితిలోని దక్కిలమిట్ట, చవటపాళెం హరిజన వాడలలో పాఠశాల నిర్మాణానికికూడా నిధులు మంజూరుచేసినట్లు రాంచెన్నయ్యగారి పత్రికా ప్రకటన తెల్పుతుంది.

మున్సిపల్ ఉన్నతపాఠశాలలకు కలిపి మొత్తం రూ.40,88,000 లు మంజూరు చేసినట్లు చేర్మెన్ ప్రకటన తెల్పుతుంది. చేర్మెన్ సంతకంతో జారీచేసే ప్రకటనలో కూడికలు గీకలు సరిగావుండాలనే స్పృహ జడ్. పి. కార్యాలయోద్యోగులకు వున్నట్లు లేదు: మేము కూడితే మొత్తం రూ 20,88,000 లు అవుతున్నది. ఇన్నికోట్ల స్కూలు భవనాలకు కలిపి మొత్తం రూ 68,88,000లు మంజూరుచేసినట్లు చేర్మెన్‌గారి పత్రికా ప్రకటన తెల్పుతుంది. ఆయన ప్రకటనలో వివరించిన మొత్తాలను బట్టి వివరంగా చూసినా ఆ అంకె సరిపడటం లేదు. మేము తీసుకొనిన లెక్క ప్రకారం

జిల్లా వార్తలు

హైస్కూలు భవనాలకు రూ 28 లక్షల 88 వేలు; ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు 18 లక్షలు; గండిపాళెం, తుమ్మలపెంటలకు 16 లక్షలు; హరిజనవాడల స్కూళ్ల నిర్మాణాలకు 2 లక్షల 80 వేలు...., మొత్తం రూ 62 18,000 లు అవుతున్నది. పొరపాటు ఎక్కడనో జ. ప. వారు పున:పరిశీలించడం బాగుంటుంది; అది పొరపాటో ప్రత్యేకారణమో తెలియదుకాని; గండిపాళెం, తుమ్మలపెంట ఆశ్రమ పాఠశాలలకు పదహారు లక్షలు కేటాయించినట్లు పేర్కొనబడింది; మరలా మున్సిపల్ హైస్కూళ్ళ జాబితాలో గండిపాళెంకు లక్ష, తుమ్మలపెంటకు యాభై వేలు మంజూరు చేసినట్లున్నది.

హైస్కూలు భవనాలకు మంజూరైన మొత్తంలో పెద్ద వాటా గూడూరు తాలూకా చెన్నూరు సంపాదించుకున్నది; దానికి జరిగిన కేటాయింపు లక్ష ఏభై వేలు. ఆ మున్సిపల్ స్కూళ్ళలో పిల్లలసంఖ్య ఎక్కువై భవనవసతి ఎక్కువ కావలసి వందువల్ల అన్నిటికంటే ఎక్కువ మొత్తం కేటాయించబడిందో; జిల్లామంత్రి ఇచ్చట వారు, జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, జిల్లాపరిషత్తు ఉపాధ్యక్షుడు అయిన శ్రీ ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి స్వగ్రామం కావడంవల్ల ఎక్కువ ఇవ్వబడిందో మనకు తెలియదు. ప్రాథమిక పాఠశాలలో మాత్రా పెద్ద భాగం చెన్నూరుదే; తొంభై వేలు.

చేర్మెన్‌గారి స్వంత సమితి అయిన వెంకటాచలంలోని గ్రామాలలోని స్కూళ్ళనిటికి ఇపాటికే భవనవసతి కలిగించేమో రెండేరెండు గ్రామాలు— అనికేపల్లి, ఓగూరుపాడు పాఠశాలలకు మాత్రం పలభైఐదువేల సంతున ఈ జాబితాలో మంజూరు లభించింది.

స్కూళ్లకు అందులో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు మున్నెన్నడైన భవనాలేమో ఏర్పడుతున్నాయి.

—కొనసా 10వ పేజీలో

పినాకినీ తీరం

కారంచేడు

తాటిపర్తి ఒకటేనా?

ప్రకాశం జిల్లా కారంచేడులో హరిజనులపై అమానుషంగా జరిగిన హత్యాకాండ సందర్భంలో కాంగ్రెస్ వారు ఏర్పాటుచేసిన నిరసన ప్రదర్శనలో పాల్గొనడానికి ప్రత్యేకంగా జిల్లా కాంగ్రెస్ భవనంలో అడుగుపెట్టిన ఒక మాన్యమిత్రుడన్నాడట— కారంచేడులో ఏదో జరిగితే ఇంత చేస్తున్నారెందుకు; తాటిపర్తిలో జరిగినప్పుడు ఎక్కడున్నారయ్యా అని వ్యాఖ్యానించాడట నిరసన ప్రదర్శనలో పాల్గొన్నంతసేపూ ఆమిత్రుని అంతరాత్మ ఘోషిస్తున్న కాంగ్రెస్ కామెంటరీనే వున్నదని ఒక మాజీ ఎం. ఎల్. ఏ. అన్నాడు

పాపం ఆ మిత్రుని ఆక్రోశానికి అర్థం వుంది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుణ్ణికావాలని ఆశపడుతున్నా, ఇటువంటి కార్యక్రమాలొచ్చినపుడు "డామిట్, కథ అడ్డం తిరుగుతున్నదే", అని జనార్దనరెడ్డే డామినేట్ చేస్తున్నారు. రెండవది— తాటిపర్తి సంఘటన ఆ మిత్రునివర్గానికి సంబంధించింది; అనాడు ఆత్మకూరు ఎం. ఎల్. ఏ. కోటి కానూ తెలుగుదేశం మంత్రిజీవి తీసుకొనిపోయి ఏదో అగంచేశాడాయన, దానికి తినివూపు రాలేదేలనేది ఆ మిత్రుని అభిప్రాయంగా వుండవచ్చు. ఆ మిత్రుని స్థానంలో నేమున్నా ఆయన వలెనే వ్యాఖ్యానించేవాడినేమో, పైకి చెప్పే మాట కాదిది;

కాని కారంచేడు హత్యాకాండతో తాటిపర్తి సంఘటన పోల్చతగిందికాదని నా అభిప్రాయం. తాటిపర్తిలో కూడా హరిజనులమీద దౌర్జన్యం జరిగింది, గృహదహనకాండ జరిగింది. కాని ఇది గ్రామంలో సక్షవసావల్ల హరిజన - సవర్ణుల స్పర్ధగాకాదు, కండుకహంకారంతో జరిగిందికాదు, అందువల్ల దానిని కారంచేడు హత్యాకాండతో పోల్చడం వాస్తవాన్ని గుర్తించ నిరాకరించడమే అవుతుంది. ఆరుగురు హరిజనులు బలైపోయారు; అది హరిజన-హరిజనేతర సమస్యగా వెలుగులోకి వచ్చిందా? కనీసం ఈమిత్రుడైనా దాన్ని నిరసించాడా?

అలగానిపాడు ప్రసక్తి కూడా వచ్చింది; ఇదీ ఆ మిత్రుడు తెచ్చింది కాదు. అలగానిపాడు వార్తను అనాడు మేము ప్రకటించాము; తర్వాత విన్నదాన్నిబట్టి అది కేవలం హరిజన - సవర్ణుల సమస్యకాదు; కేవలం గ్రూపుపార్టీల వల్ల ఏర్పడిన ఘర్షణ కేసింది.

పై మూడు సంఘటనలను గూర్చి అప్పుడే జమీన్‌రైతు ప్రకటించిందనుకోండి.

ఇటువంటి సమస్యలు అతి సున్నితమైనవి; ఆవేశ కావేషాలను పెంచేవి. అందువల్ల ఎవరైనా, ఎప్పుడైనా, ఎక్క—

—కొనసా 11వ పేజీలో

ఉత్తరక్రియలు



మా మామగారైన

పొత్తూరు అయ్యన్న శెట్టిగారు

తేది 22-7-85 రాత్రి 11 గంటలకు స్వర్గస్థులైనారు.

వారి ఉత్తరక్రియలు

తేది 5-8-85 సోమవారము శిలోద్వాసన

తేది 6-8-85 మంగళవారము పొత్తర్లు, సపిండీకరణ

తేది 7-8-85 బుధవారము వైకుంఠసమారాధన

పై కార్యక్రమములు నెల్లూరు పప్పులవీధిలో

మా మామగారి స్వగృహమునందు జరుగును.

కావున అందరికి తెలియజేయడమైనది.

పరుచూరు వెంకటేశ్వర్లు

తల్లి : పొత్తూరు బాలమ్మ

భార్య : పొత్తూరు విజయలక్ష్మి

అక్క : పరుచూరు సుబ్బరత్నమ్మ

కుమార్తె : పరుచూరు కామాక్షమ్మ

మరియు మనుమన్లు, మనమరాలు, బంధుమిత్రులు.

సరిక్రొత్త
డిజైనులలో
బర్గండి, కోట, లేపాక్షి,
చందేరి, బిన్నీ కాటన్
వస్త్రములు లభ్యమగును.
మఫత్‌లాల్ షో రూమ్
ట్రంకురోడ్డు - నెల్లూరు

OPENING SHORTLY
COLOUR
Auto Xerox
AUTO XEROX
Jonnalagaddavari Street
NELLORE-524001
Phone : 3649

జమీన్ రైతు

ఢిల్లీ దురంతం

బుధవారం పట్టపగలు, నట్టనడివీధిలో దేశం ఢిల్లీలోని వారి నివాసం ముందే జరిగిన పార్లమెంటు సభ్యుడు, కార్మిక నాయకుడు లలిత్‌మకాన్, ఆయన సతీమణి గీతాంజలి, వరాకరహత్య హృదయాలను కలచివేస్తున్నది. గీతాంజలి మన గవర్నరు శంకర్‌దయాళ్‌శర్మ కుమార్తె.

మకాన్ ప్రతిబుధవారం తననియోజకవర్గం ప్రజలను తన వ్యాహ్యాళిలో కలుసుకోవడం సాంప్రదాయమట; అందువల్ల ఆయన తన ధర్మపత్నితో కలసి పార్లమెంటుసభ్యులు అధికార నివాసంనుండి దక్షిణ ఢిల్లీలోని తన ఇంటికి పోయాడు; ప్రజాప్రతినిధులను కలుసుకొని 10-30 గంటలకు పార్లమెంటుసమావేశానికి బయలుదేరబోతు వీధిలోవున్న కారువద్దకు వస్తున్న సమయంలో ఈ ఘోర దురంతం జరిగింది ముగ్గురు వ్యక్తులు స్కూటర్ మీదవచ్చి వారిని కాల్చిపెట్టుకొని పరారైపోయారు.

దేశరాజధానిలో ఒక పార్లమెంటుసభ్యుని ప్రాణానికి, పట్టపగలే రక్షణలేకుండా పోవడమనేది అసాధారణమైనవిషయమే అయినా; ప్రధాని ఇందిరాగాంధీని ఆమె అధికారనివాసంలోనే ఆమె రక్షకులే పైశాచికంగా ప్రాణాలుతీసిన ఆ ఢిల్లీయే ఈ ఢిల్లీ అని గుర్తుకుతెచ్చుకున్నపుడు ఏ దూరంగా కొట్టిపోవచ్చు, కాని అక్కడ హింసాశక్తులు ఇంకా స్వైరవిహారం చేస్తుండడం ప్రతిఒక్కరినీ కలవరపరచకుండాపోదు.

మకాన్ దంపతుల హత్యకు కారణమేమిటో, కారకులెవరో ఈ సంపాదకీయం వ్రాస్తున్న సమయానికి నిర్ధారణకాకపోయినా, శిక్కు ఉగ్రవాదులై వుంటారనే అనుమానం గాఢంగా ఏర్పడివుంది. అదే వాస్తవమైతే దేశంలో ఏ పెద్దప్రాణానికీ రక్షణలేదని భయకంపితులు కావలసివస్తున్నది. ప్రధాని రాజీవ్ అకాలీలతో సంప్రదింపులు జరుపుతున్నారు; అయినా శిక్కు ఉగ్రవాదులు సమూర్ధత్వాన్ని పీకలేకపోవటానికి వ్యర్థ ప్రయత్నంలో లోంగోవాల్-వ్యతిరేకులమధ్య జరిగిన దుష్పరిణామాలే నిదర్శనం. ప్రధాని-లోంగోవాల్ మధ్య జరిగిన సంప్రదింపుల్ని ప్రతిపక్షాలన్నీ హర్షించాల్సివస్తుంది. కాని మాటలలో సమర్థన చాలదని బుధవారంనాటి ఢిల్లీదురంతం చాటిచెప్తుంది, శిక్కు ఉగ్రవాదులుకాని, మరొకరుకాని ఈ హింసాశక్తులను ఏరివేయడంలో అన్నిపార్టీలూ అన్నివర్గాల ప్రజలూ సమైక్యంగా, సంఘటితంగా ప్రభుత్వంతో సహకరిస్తేతప్ప సాధ్యంకాదు.

కుమార్తెను కోల్పోయిన గవర్నర్ శంకర్‌దయాళ్‌శర్మకు అశేషాంధ్రుల సంతాపం తెలియజేస్తున్నాము.

బ్రెడ్ వెతకలేరటగాని పదిరూపాయలు తీసుకోగలరట!

పోలీసులంటే ప్రజాశ్రేయోభిలాషులనే విశ్వాసముండి, నేను ఇటీవల కేసు పెడితే, అవన్నీ సవ్యంగా వుంటాయని వాటి ఇటీవల తెలిసింది. మా బ్రెడ్ తప్పిపోతే రిపోర్టివ్వడానికి 4 టౌను స్టేషన్‌కెళ్ళాను; రైటర్‌గారికి రిపోర్టంతా వ్రాసిచ్చిన తర్వాత, దరిని అట్లాంటి బ్రెడ్లు, గ్రెడ్లు వెతకాలంటే మాకు ఎట్లావీలవుతుంది; మీరే శ్రమపడి విచారించండి అని చెప్పివిద్యారాయన. నిజమే, అస్సాం సమస్య, గుజరాత్ సమస్య, పంజాబ్ సమస్య వంటి పెద్ద పెద్ద విషయాలు సమర్థవంతంగా పరిష్కరించే పోలీసుశాఖను ఆ ప్రక్కనే ఒక బ్రెడ్లు వెతకమన్న నా అజ్ఞానానికి చింతిస్తూ తిరిగినప్పుడే ఒక కానిస్టేబుల్ గారు పిల్చారు. 10 రూపాయలిచ్చిపొమ్మన్నారు. దేనికని అడిగితే బ్రెడ్లు వెతకాలిగదా అన్నారు. ప్రభుత్వం వారిచ్చిన లూనా మోపెడ్‌కు పెట్రోలు పట్టించాలన్నారు. విధిలేక ఆ మామూలు చెల్లించి బయటపడ్డాను.

దొంగను పట్టుకోలేకపోయారు; మరి అంతదిగజారితే అంతపెద్ద పోలీసుశాఖకు గౌరవమేముంటుంది!

నెల్లూరు-శివారెడ్డి నందకుమారరెడ్డి

ఈ రెండురూపాయల బియ్యమెక్కడివి?

ఎప్పుడో జరపై బదేళ్ళకుగాని ఫలితాలివ్వని ప్రాజెక్టులకంటే తక్షణఫలితాలనిచ్చే సబ్సిడీబియ్యం పథకాలను చేపట్టడమే మేలని ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు సరికొత్త ఆయన జ్ఞానాన్ని నూరిపోస్తున్నారు. పూర్వపు ముఖ్యమంత్రులుకూడా ఈయనకూడదే చాలకాలం సరిగా ఆలోచించకుండా ఇచ్చేవి వుంటే, ఈరోజు ఈ ప్రజలకు ఓట్ల వర్షం కురిపించిన సబ్సిడీ బియ్యం ఎన్నికలముందు ఎక్కడనుండి వచ్చేదో చెప్పలేము

రాయచోటిలో కరువే మేఘాల

జనవాణి

దట్టంగా క్రమ్ముకున్నప్పుడు కాపుగంజి కేంద్రాలు పెడితే ఎన్. టి. ఆర్. కు గుర్తులేదేమో! ఆ తర్వాత ఎన్నెన్నో భారీనీటిప్రాజెక్టులు, విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు నెలకొల్పబట్టి, ఈరోజు కరువులేకుండా బియ్యం లభిస్తున్నాయి. ఈ నిజాలను కప్పిపెట్టి, ఎవరికోపుట్టిన బిడ్డను ఎత్తుకొని ముద్దాడినట్లు ప్రవర్తిస్తున్నాడాయన. తన బియ్యం ప్రాజెక్టులఫలం అనే ఇంగిత జ్ఞానంకూడా వున్నట్లులేదు.

ఈ మహానుభావుడు 1983లో అధికారానికి రాబట్టి సరిపోయిందికాని, అదే పాతికేళ్ళక్రితమైవుంటే జనాభాను ఎన్నో నాటకాల వేదికలపై నటింపచేయగల నాటకాలతో సరిపుచ్చేవాడు, అనుకోని అదృష్టంతో బ్రతికిపోయాము.

—పోతంశెట్టి వెంకటకృష్ణారెడ్డి
కలివెలపాళెం

ఇదేనా న్యాయం?

ఎన్. టి. ఆర్. ముఖ్యమంత్రి కాగానే ఉద్యోగులపై ధ్వజమెత్తారు. పదవీ విరమణ వయస్సు 58 సంవత్సరాలన్నారు. ధన్యవాదాలు పుణ్యమా అని అది 58 అయింది. ఎన్. టి. ఆర్. కూడా దాన్నే కాయం చేశారు. ఈ వయస్సులోగా రిటైరైన వారందరికీ తిరిగి ఉద్యోగాలివ్వమని సుప్రీం కోర్టు ఉత్తర్వులిచ్చింది.

ఎన్. టి. ఆర్. కు నిజంగా ఉద్యోగులపై ప్రేమవుంటే, ఆయన మాట్లాడే మాటలు నిజాలే అయితే, ఈ ఉత్తర్వులను అమలు పరచివుండాలి, అయితే ఆయన కుటిలరాజకీయాలు వెతికి ఉద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారు. సుప్రీంకోర్టు తీర్పుప్రకారం వగం మందికి ఉద్యోగాలిచ్చి, మిగిలినవారి కడుపు కొట్టాడు, ఉపాధ్యాయులకు ఇంకా అన్యాయం చేశాడు.

ప్రతకలేక బదివంతులు ఉద్యోగ

—కొండ శివ పేరిలో

మేము-మీరు

పొట్క పగులగొట్టి ప్రయోజనమేమిటి?

నైఅంధ్రిపొట్క పగులగొట్టి, రోడ్లు చెరంప చేస్తున్నారని మీ పత్రికలో వార్తలొస్తే, అక్కడ మైదానమంత రోడ్డే ఏర్పడి వుంటుందనుకున్నాము. కాని జరిగిందేమిటి? పొట్కగోడలు పగులగొట్టి మట్టిపెళ్ళలు, రాళ్ళు ముక్కలు అక్కడే వదిలేశారు; దొరికిందే సందని, హోటళ్ళవారు ఎంగిలిస్తరాకులు వాటిపై పడవేస్తున్నారు. వాటిపైన పడిమేసే గోమాతల సంఖ్య ఎక్కువ కావడంతో ఆ రోడ్లో నడవాలంటేనే కష్టమైపోతుంది.

ఏ పనైనా చేపట్టే అధికారులు అది పూర్తయ్యేవరకు పర్యవేక్షించాలికదా? ప్రజల సౌకర్యాన్ని పట్టించుకోకుండా అంత అలక్ష్యమేల? రోడ్డు వెడల్పు చేసి ప్రజలకు ఏదో మేలు చేయాలనే తలంపు వారికివుంటే తక్షణమే ఆ కార్యక్రమం చేపట్టాలి. లేనప్పుడు లక్షలు పెట్టి కట్టిన పొట్క పడగొట్టి ప్రయోజనమేమిటి?

నెల్లూరు　　　-ఎం. మృదుల

కావలి నవవికాస్

నవవికాస్‌లో జరుగుతున్న అక్రమాలను బయటపెట్టినందుకు (జులై 12) సంతోషం; విద్యార్థులలో పలువురివల్ల జరిగిన అవకతవకలన్నీ ఈసందర్భంలో విద్యావేత్త శ్రీ దొడ్ల రామచంద్రారెడ్డిపై విమర్శ సమంజసంగాలేదు.

కావలి　　—అహమ్మద్ భాషా

ఎయిర్ కండిషనింగ్
విశిష్టతగల సాంకేతిక పరిజ్ఞానం
ప్రావీణ్యంగల టెక్నీషియన్లతో
ఆధునికమైన పరికరాలతో
అవసరమైనపుడల్లా జిల్లాలోని
మారుమూల ప్రాంతాలలో సైతం
మీ రెఫ్రిజిరేటర్లను మరియు
ఎయిర్ కండిషనర్లను సకాలములో
మీకు సంతృప్తికరంగా సర్వీసుచేసి యివ్వగలము
బాటిల్ కూలర్స్, వాటర్ కూలర్స్
డీప్ ఫ్రీజర్స్‌కూడ రిపేరు చేయగలము.
కోల్డ్ స్పేస్
ఎయిర్ కండిషనింగ్ & రెఫ్రిజిరేషన్ సర్వీస్ సెంటర్
16/384, అత్తితోట అగ్రహారం ట్రంకురోడ్డు-నెల్లూరు.

జమీన్ రైతు

2-8-35 సంచికనుండి

కాంగ్రెసు: మంత్రిపదవులు

వార్ధాయందు అఖిలభారతకాంగ్రెసు కమిటీవారు సమావేశమై కాంగ్రెసువారు మంత్రిత్వ స్వీకరణ విషయమై 12 గంటలు చర్చించి, మూతవ విధ్యాంగ విధానమునందు మంత్రిపదవుల నంగీకరించవచ్చును. తగదా యను ప్రశ్న యిప్పుడే నిర్ణయించవలసినవసరములేదని తీర్మానించిరి.

• • •

అబిసీనియాదేశములో ఒకని వృత్తి సన్న వస్త్రమైతే అతని వాకంటు తీసుకొని వెళ్ళునపుడు అసామి ఇంట్లో అస్తియేమీ కనబడకపోతే, 17 ఏండ్ల వయస్సుగల అతని కూతుర్ని అమీనా ఇష్టపడరాదట. తండ్రి సన్ను చెల్లించే

50 ఏళ్ల క్రితం ఈవారం

వరకు ఆమె ఇల్లు కదలకూడదట.

• • •

పెర్షియా రాష్ట్రములో అదివారములందు ఎవరును తన భార్యను ముద్దుపెట్టుకోకూడదు, పనిమానుగాని, నాటకానికిగాని వెళ్ళగూడదు. చేపలు పట్టకూడదు, సారాయి త్రాగకూడదు.



ఇదిగో! క్రొత్త
ప్రెస్టేజ్
ఫోన్: 4212
బాబు ఎలక్ట్రానిక్స్
కాపువీధి నెల్లూరు

అష్ట దిగ్బంధనంలో అన్నగారిపాళెం బెస్తలు

తరతరాలుగా వస్తాగాలు, బలవంతుల దౌర్జన్యాలు, ఇంకా, ఇక్కడ సాగవని పరిపాలన శ్రీ ఎన్టీఆర్ హెచ్చరించినా దక్షిణాదిన కాల్పుల శిబిరమే విరామం లేకుండా కొనసాగుతున్నా తెలుగుదేశం ప్రభుత్వంలో అవన్నీ తుడిచిపెట్టుకుపోయినట్లేనా, ఎటువంటి దౌర్జన్యాలు సాగిపోతున్నాయి. కారంచేడు మా సంఘటన ఆమానుషత్వానికి అన్యాయంగా బలైపోయిన హరిజనులు. ఇంకా తెలిసిన వార్తలు: ఈ దేశ ప్రకాశం జిల్లా అన్నగారిపాళెం మత్స్యకారుల గ్రామ పెద్దల దౌర్జన్యానికి, కొత్తవారికి గురౌతున్న సంఘటన వెలికి వచ్చింది.

పెంకాయచెట్లపాళెంలో నివసించే 85 బెస్తవాళ్ళ మత్స్యకార కుటుంబాలను 1978లో ప్రభుత్వం అన్నగారిపాళెంకు తరలించింది. అప్పటి వెనుకపాళెం పరిసరాల్లో తమ ఇళ్ళన్నీ గడ్డి చలాగా కాలిపోవడంతో, తలదాచుకోను గూడులేక. వీరు అధికారులు చెప్పినట్లుగానే సముద్రపు ఒడ్డున బలికాగా మిగిలిన కట్టుబట్టలతో నెత్తిన పెట్టుకుని వచ్చేశారు.

అధికారులు వీరికోసం కొత్తమిట్ట అనే ప్రాంతంలో 8 ఎకరాల స్థలం సేకరించి, 81 గుడిసెలు వేసి ఇచ్చారు. అప్పటినుండి అక్కడే కాపురం ఉంటూ, సముద్రంలో చేపలు పట్టుకుంటూ కాలక్షేపం చేస్తున్నారు. వీరికి అంతకుమించి వేరే వృత్తి లేకపోవడం.

ఈ కాలనీకి అధికారులు 'లక్ష్మీపురం'

> **85 కుటుంబాలను**
> **గ్రామస్తులు**
> **చెరపట్టి వున్నారట!**

అని నామకరణం చేసినా, అక్కడి చరిత్రం అందవిస్తూంటుంది, కాలనీ కట్టించిపోయారు. అయినా గ్రామంలో నుంచి దీనికి కాలిబాట కూడా వేయలేదు. కాలనీలో మంచినీళ్ళు, రోడ్లు, వీధి దీపాలు, మరుగుదొడ్ల వంటి సౌకర్యాలు లేవు. దీనివల్ల మత్స్యకారులు ఏ చిన్నపని పడినా, పొలాల్లో అడుగు పెట్టకుండా కొత్తమిట్టకు రెండు కిలోమీటర్లు నడిచి అన్నగారిపాళెం రావలసి వస్తోంది, స్కూలుకుపోయే చిన్నపిల్లలు వానాకాలంలో పడేపాట్లు అన్నీఇన్నీ కావు.

ఈ కథనంతకు ఇట్లావుంటే ఇటీవల ఎందుకనో అన్నగారిపాళెం పెద్దలు ఈ బడుగుజీవులపై కిమిత కల్గిందట: సహజంగానే అధికారుల అండ కూడా వారికి లభించింది. ఇంకేముంది, దానావలంలో రెల్లుగడ్డితోటలాగా మల మల మాడిపోతున్నారు మత్స్యకారులు.

గ్రామ పెద్దలందరూ కలిసి కాలనీకి చుట్టూవుండే 60 ఎకరాలపొలం, మరికొందరి సహకారంతో ఏక్ పాట్ లీజుకు తీసుకున్నారట. పట్టపువారికి దారి కొంచెం లేకుండా చుట్టూ దున్నిపారేశారట. మంచినీటికోసం కాలనీవాసులే నిర్మించుకున్న ఒక పంపుబావిని మట్టితోటి పూడ్చివేశారట. పొలాల్లోకి పట్టపు వాళ్ళు కాని, వారి పశువులు కాని అడుగు

—కాతవ 10 వ పేజీలో

పుస్తకాలు లేకుండా పాఠశాలలెందుకు?

పాఠ్యపుస్తకాలు కొల్లలుగా వున్నాయని ఒకప్రక్క విద్యామాత్యవర్యులు పత్రికలలో పదేపదే ప్రకటనలు చేస్తున్నా, మరొక ప్రక్క విద్యార్థులు పుస్తకాలు దొరకక అల్లాడిపోతున్నారు. గూడూరులో పుస్తకాల కొరత మరీ తీవ్రంగావుంది. ప్రైవేటు, ప్రభుత్వ స్కూళ్ళ విద్యార్థులు సమంగా ఈ కొరత నెదుర్కొంటున్నారు:

ప్రభుత్వస్కూళ్ళ విద్యార్థులకు ఉచిత పుస్తక పంపిణీ పథకం ప్రవేశపెట్టినట్లు ప్రకటించి చాలాకాలమైనా, బడులు తెరిచి రెండునెలలు గడచిపోయినా, ఇప్పటివరకు పుస్తకాలు పాఠశాలలకు చేరలేదు. ఏదో ఒకటి రెండు పుస్తకాలుమాత్రమే వచ్చాయి, దీనివల్ల అయ్యవార్లు పాఠాలు మొదలుపెట్టకుండా, కబుర్లతో కాలక్షేపం చేస్తున్నారు. పుస్తకాలు ఎప్పుడు వస్తాయో, ఎన్నెన్నివస్తాయోకూడా తెలుసుకోలేక పోతున్నారు వీరు.

ప్రభుత్వస్కూళ్ళ పరిస్థితి ఇట్లావుంటే, ప్రైవేటుబడులగతి ఇంకా దౌర్భాగ్యంగా వుంది. ఈ పిల్లలకు ప్రభుత్వం పుస్తకాలు సరఫరాచేయదు; అంగళ్ళ వారికి కూడా ఇవ్వడంలేదు. ప్రభుత్వస్కూళ్ళకు వచ్చిన ఉచితపుస్తకాలను పైగా కొందరు అమ్ముతున్నారు కొన్ని అంగళ్ళలో. వీటికి ఇవి ఎట్లా లేరాయో పరమ రహ

గూడూరు వార్తలు

స్యం - వుంది అందుకే ప్రైవేటుస్కూళ్ళ విద్యార్థుల సంఖ్యతో పోలిస్తే, ఇది ఒక సూదంత కూడా. వరిరంగా వంటలాట మంచి విద్యార్థుల భవిష్యత్తు అయోమయంలో పడిపోయింది.

ప్రభుత్వం ప్రైవేటుస్కూళ్ళవల్ల పనితల్లి ప్రేమజూపితే, ఈ ఏడాదికి వారి చదువులు సాగేను అధికారులు ఈ సమస్యను సత్వరమే పరిష్కరించాలి

—కాతవ 10వ పేజీలో

ప్రకాశంజిల్లాలో కొత్తస్కూళ్లు తెరవరట!

దేశంలోని కాలేజీలన్నింటినీ ఒక్క ఏడాది మూసివేస్తే నిరుద్యోగ సమస్య, విద్యాప్రమాణాల పతనావస్థ తొలగుతాయని అమర్త్య ఎవరో ఒక విద్యావేత్త సూచించారు; పుట్టగొడుగుల్లాగా పుట్టుకవస్తున్న కొత్తకాలేజీలను నిరుత్సాహపరచాలని ఇటీవలే ప్రైవేట్ భావ్యంతికూడా సూచించారు.

నిరక్షరాస్యులందరు: అక్షరాస్యులంటే రెట్టింపుగావుండే మనదేశంలో, ప్రతి పౌరునికి విద్యగరపాలని నిర్దేశించే రాజ్యాంగపాలనలో ఈసూచనలు మూర్తత్వంగా కల్పించవచ్చు కాని, కాస్త దృక్పథంతో ఆలోచిస్తే, ఎంతో తలదైన సూచనలుగా కన్పడుతాయని.

ఇంత ఉన్నతస్థాయిలో ఆలోచించారో ఏమో తెలియదుకాని, ఒంగోలు జిల్లాలో అటువంటి విద్యాసంస్కరణను ప్రవేశపెట్టడానికి తనవంతు కృషి మొదలు పెట్టారు: జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ చెంగయ్య.

ఒంగోలుజిల్లాలో, ఇప్పట్లో కొత్త హైస్కూలు నెంకొల్ప వీల్లేదని స్పష్టంచేశారాయన, జిల్లావ్యాప్తంగా హైస్కూళ్ళన్నింటినీ వ్యయంగా పంద ర్శించి, పనితీరు పరిశీలించవచ్చునతర్వాత అటువనిర్ణయందుకున్న అభిప్రాయమిది:

ప్రకాశంజిల్లాలో 159 హైస్కూళ్ళు వున్నాయట! 1800 మంది అయ్యవార్లు పనిచేస్తున్నారట. 4 కోట్ల 30 లక్షలు ఏటా వీరికోసం వ్యయంచేస్తున్నారట: మారుమూల గ్రామాల్లో సైతం విద్యను పంచాలనే తపనతో ఇన్ని స్కూళ్ళు పెట్టారు కాని వీటివల్ల విద్యాప్రమాణాలు ఏమాత్రం అభివృద్ధి చెందాయన్న విషయం ఎవరూ ఆలోచించలేదని, అక్కడ కోట్లలో వున్నా, జిల్లాలో విద్యార్థులు పరీక్షలలో నామమాత్రం ఫలితాలుకూడా సాధించలేక పోతున్నారని, విద్యార్థి ప్రగతిని, విద్యాప్రమాణాలను దృష్టిలో పెట్టుకొని, వాటికోసం వ్యయంచేసే తత్వంలేకపోయినందువల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని అయనన్నారు.

అందువల్ల కొత్తగా 14 స్కూళ్ళకు ప్రతిపాదనలువున్నా తాను వాటిని పరిశీలించనని నిర్దయంగా చెప్పారాయన.

ఒక హైస్కూలులో 10 తరగతి 5

కందుకూరు కబుర్లు

శాతం ఫలితంవచ్చిందని, ఈ దుస్థితికి బాధ్యులెవరో ఉపాధ్యాయులు ఆత్మపరిశీలన చేసుకొని, స్కూళ్ళ అభివృద్ధి చేయాలని కోరారాయన.

ఇదరిదరకోతే టీచర్లు తమ వితులను తాము ఎంత మాత్రం నిర్వర్తించుచున్నారో ఆలోచించారా: విద్యార్థుల భవిష్యత్తుపై దృష్టిపెట్టారా అని అడిగారు శ్రీ చెంగయ్యగారు.

కందుకూరులో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో జి. ప. చైర్మన్ అనేకవూరితంగా ప్రశ్నలవర్షం కురిపిస్తుంటే, బదులుపలకలేక తలదించుకున్నారు ఉపాధ్యాయులు.

— —

కావలెను

మంచి దేహదారుఢ్యం కలిగి, ఉత్సాహవంతులైన యువకులు, మాజీ పోలీస్. మిలిటరీ. హోమ్ గార్డులు మా కంపెనీలో సెక్యూరిటీ గార్డులుగా పనిచేయుటకు దరఖాస్తులు పంపుకొనవలసిందిగా కోరుచున్నాము ఇతర వివరములకు ఈ క్రిందివారిని సంప్రదించండి.

కోకా పరాంకుశరావు, (రిటైర్డ్ డి.ఎస్.పి.)
రీజనల్ మేనేజర్
ఇన్వెస్టిగేషన్ & సెక్యూరిటీ సర్వీసెస్ ఇండియా ప్రై.లి.,
శ్రీ పా... స్ 6, 6/2, రామమూర్తినగర్, నెల్లూరు.

H. O. ఇన్వెస్టిగేషన్ & సెక్యూరిటీ సర్వీసెస్ ఇండియా ప్రై.లి.
6-3-888/2/2 పంజాగుట్ట, హైదరాబాద్.

K. Ramachandra Reddy, I.P.S
Rtd. I.G.P.
Chairman

Brig. S. S. Adhikari (Rtd.)
Managing Director

నెల్లూరులో ఆధ్యాత్మికోపన్యాసములు

చాతుర్మాస్య మహావ్రతము (2-7-85 నుండి 27-11-85 వరకు) నెల్లూరు స్టోన్ హౌస్ పేట. ముకుందపురంలోని శ్రీ దివ్య యోగాశ్రమములో చాతుర్మాస్య మహావ్రత రెండవ భాగముగా

3-8-85 నుండి 18-8-85 వరకు
శ్రీశ్రీశ్రీ జ్యోతిర్మయిగారు
19-8-85 నుండి
శ్రీశ్రీశ్రీ బ్రహ్మానందతీర్థ స్వాములవారు

ప్రతిరోజు ఉదయం 6-30 నుండి 8 గంటలవరకు సాయంత్రం 6-30 నుండి 8 గంటలవరకు ఆధ్యాత్మికోపన్యాసము గావించెదరు. ఆసక్తి కల్గిన వారు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా ప్రార్థిస్తున్నాము.

శ్రీ బాలయోగిస్వామి
శ్రీ దివ్యయోగాశ్రమ అధ్యక్షులు

కదిరి ప్రి. డి. ము. కోర్టులో

E. P. No. 311/84 O. S 385/79

బిల్లూరి ఆదినారాయణప్ప —D.Hr.
దాసిరెడ్డి పెద్దరెడ్డెప్ప —J. Dr.
దాసిరెడ్డి పెద్దరెడ్డెప్ప S/o. గోవిందప్ప దాసిరెడ్డివారిపల్లి H/o. తనకల్ కదిరి తాలూకా

— వేలం ప్రకటన —

పై నెంబరు డిక్రీ అమలులో ప్రతివాదియొక్క ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తులు 3-9-85 తేదీ 10 గం॥ పై కోర్టులో వేలము వేయబడును కొనదలచినవారు వేలములో పాల్గొనవచ్చును.

— షెడ్యూలు —

Property situate at Tavalam Village Kadiri Taluk with in the S.R.D. of Tanakal and R. D. of Anantapur,

1) Govt. Dry S. No. 556-3 A.c. 10-15 cts, out of this 1/6th share. D.Hr. Value Rs. 2000/- Amin Value Rs 4000/-

2) Govt. wet S. No. 548-1A, A.c. 10-80 cts. out of this A.c. 0-70 cts. D.Hr. Value Rs. 1400/- Amin Value Rs. 800/-

3) Govt. Dry S. No. 548-1c A.c. 2-65 cts. out of this 7/108 share D.Hr. Value Rs. 2001- Amin Value Rs. 100/-

Note :–Item No. 1 may be sold subject to Mortgage for Rs. 7000/- to the Billuri Narasappa.

ఎస్. కృష్ణారెడ్డి
డిక్రీహోల్డరు తరఫు అడ్వొకేటు



Thanks to the customers for their Patronage

And we offer reduction in prices at our 4th Anniversary 5-8-85

In delightful Colours Through

Dyanora Colour TV

402 PL. CT 212 Series Mark I and Mark II at your Home itself

Portable sets are also available from ready stocks at

Ramakrishna Electronics

TRUNK ROAD — NELLORE - 524 001 PHONE : 3919


Exclusive dealers for Dyanora Colour and Black & White TVs.

After Sales Service Guaranteed.

We are Proud to Announce
We Stood State First
In Polar Fan Sales

POLAR


7 *YEARS GUARANTEE*





NO PROBLEM
ANYWHERE WITH
POLAR FANS

They are designed to maintain a steady breeze, under demanding conditions, for long operating hours. Each fan carries a 7 year guarantee



AUTHORISED DEALERS

Ramakrishna Electronics

TRUNK ROAD — NELLORE - 524 001 PHONE: 3919

We thank our coustomers for their valuable Patronage
Avail bumper discount on the 4th Anniversary 5-8-85

పత్తి ఆదాయాలలో, సారాయి సంపాదనలో తెలియదు!

డబ్బు సంచులతో దిగుతున్నారు!

పత్తి పంటలో బాగా లాభాలొచ్చాయో లేక అబ్కారీవ్యాపారంలో మంచిలాభాలు వచ్చాయో ఏమోగాని, డబ్బుసంచులతో కొందరు ఏ హైరామెయిల్లోనో మద్రాసుకొచ్చి దిగడం ప్రారంభించారు. ఇటీవల రెండుమూడుచిత్రాల శతదినోత్సవాలు జరుపుకున్నాయి. ఒకటి రెండు చిత్రాలకు బాగా డబ్బులు వచ్చాయి. ఈ అంకెల్లోపాటు మద్రాసు షోకులు. ఈ కొందరి నిర్మాతలకు కొయినప్రాణాలు లేచివచ్చినట్లయ్యాయి. అలా హడావిడి. ఒక్క ఆగస్ట్‌నే ఎన్నిచిత్రాలకు కొబ్బరికాయలు కొట్టనున్నారో!

"మగధీరుడు" చిరంజీవి

పత్రికల సంపాదకుడుగా, పత్రికలు ప్రతినిధిగా పాటు ప్రేక్షకులకు కూడా తెలిసిన విజయబాపినీడు కథ, స్క్రీన్‌ప్లే, డైరెక్షన్లో మాగంటి రవీంద్రనాథ్ చౌదరి నిర్మించే "మగధీరుడు" చిత్రంలో చిరంజీవి, జయసుధ, నారాయణరావు, సత్యనారాయణ, రావుగోపాలరావు, నూతన్‌ప్రసాద్, వరసింహరాజు, అల్లు రామలింగయ్య, రాజ్యలక్ష్మి, కె. విజయ, పుష్పలత నటిస్తున్నారు. మ్యూజిక్: ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం.

"మల్లెమొగ్గలు"

పత్రికాధిపతి రామోజీరావు "మల్లెమొగ్గలు" అనే కొత్త చిత్రాన్ని కూడా ప్రారంభించేరాను. సి. ఎస్. రావ్ కథ, మాటలు రాశారు. సంగీతం: రమేష్ నాయుడు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: విశ్వనాథ మధుసూదనరావు.

"వేట"

వంయుకా మూవీస్ బ్యానర్ తిరుపతిరెడ్డి నిర్మించే "వేట" చిత్రంలో చిరంజీవి, విజయశాంతి, రంగనాథ్, నూతన్‌ప్రసాద్ మున్నగువారున్నారు. సంగీతం: చక్రవర్తి. నిర్మాత: కె. ధనుంజయరెడ్డి. స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: ఎ. కోదండరామిరెడ్డి. సమర్పణ కె. వరసారెడ్డి.

"జస్టిస్ జయసుధ"

"మాతృభూమి" అనే మలయాళ చిత్రం శతదినోత్సవాలు జరుపుకుంది. దీనిని తెలుగులో శ్రీ వవతపు బుచ్చిరెడ్డి తీస్తున్నారు. జయసుధ, మురళీమోహన్, అర్జున్ వగైరా నటిస్తున్నారు. సంగీతం: చక్రవర్తి, దర్శకత్వం: అనిల్ కుమార్. నిర్మాత: కౌసల్య.

"బంగారు చిలక"

వెంకన్న బాబు నిర్మించే "బంగారు చిలక"లో భానుప్రియ, అర్జున్, గుమ్మడి, అల్లు రామలింగయ్య, గిరిబాబు, నూతన్‌ప్రసాద్, కాకరాల, సుత్తివేలు, సుధాకర్, వేలు, రత్నపల్లి, శ్రీలక్ష్మి, రాజ్యలక్ష్మి, సుకుమారి, కొత్తనటుడు ముంబ నటిస్తారు. సంగీతం: ఎస్. పి. సుబ్రహ్మణ్యం, దర్శకత్వం: అనిల్ కుమార్.

జయభేరి ఆర్ట్స్ ప్రొడక్షన్స్

రాజాచంద్ర దర్శకత్వంలో మాగంటి వెంకటేశ్వరరావు నిర్మించే చిత్రంలో మురళీమోహన్, జయసుధ, ప్రభాకరరెడ్డి, ఈశ్వరరావు, ప్రసాద్‌బాబు, వేలు, కె. విజయ, అన్నపూర్ణ, పుష్పలత నటిస్తున్నారు. సంగీతం: చక్రవర్తి, సమర్పణ: మురళీమోహన్. నిర్మాణం: కిశోర్.

దేవీ ఫిలిమ్స్ ప్రొడక్షన్స్

కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో కె. దేవీవరప్రసాద్ నిర్మించే చిత్రంలో చిరంజీవి, రాధ, విజయశాంతి, సత్యనారాయణ, నూతన్‌ప్రసాద్, రావుగోపాలరావు, అల్లురామలింగయ్య నటిస్తున్నారు. మ్యూజిక్: చక్రవర్తి.

విజయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్

కృష్ణ, శ్రీదేవి జంటలో టి. త్రివిక్రమరావు నిర్మించే చిత్రానికి దర్శకత్వం: ఎ. కోదండరామిరెడ్డి. సంగీతం: చక్రవర్తి.

"అంకితం"

"ప్రెసిడెంట్" తర్వాత ఎ. మోహన్ గాంధి దర్శకత్వంలో సి. హెచ్. వరసింహారావు నిర్మిస్తున్న "అంకితం" చిత్రంలో భానుచందర్, భానుప్రియ, డిస్కోడాన్సర్ ఆనందబాబు, రమ్య నటిస్తున్నారు. సంగీతం: వరసింహా.

ముద్దుల కృష్ణయ్య

వందమూరి బాలకృష్ణ హీరోగా 'ముద్దుల కృష్ణయ్య' చిత్రం షూటింగ్ త్వరలో ప్రారంభించనున్నట్లు శ్రీ గోపాలరెడ్డి ఆనందకరం జరిగిన పాత్రికేయుల గోష్టిలో తెలిపారు. సెప్టెంబరు 7 నుండి షూటింగ్ హైదరాబాద్‌లో ప్రారంభిస్తున్నట్లు, అదేరోజున 'మంగమ్మగారి మనవడు' ఏడాది వేడుక, 'మాపల్లెలో గోపాలుడు' 125 రోజుల ఉత్సవం హైదరాబాద్‌లో జరుపుతున్నట్లు చెప్పారు. ముద్దుల కృష్ణయ్యలో హీరోయిన్ విజయశాంతి, దర్శకుడు కోడి రామకృష్ణ.



రజని మాయాజాలంలో రాజేష్

మీ దృష్టికి గాలం వేసే రసవత్తరమైన ఈ సన్నివేశాన్ని "మాయాజాలం" 3-డి చిత్రంలో చూడబోతారు.

ఇలా తీసుకుంటూపోతే ఇంకా ఎన్నో చిత్రాలున్నాయి. ఇలా ఒకే నెలలో ఇన్ని చిత్రాలకు కొబ్బరికాయలు కొట్టడంవల్ల సినిమా రంగానికి మంచో చెడో కాలమే నిర్ణయిస్తుంది; లోగడ నిర్ణయించింది కూడా. భానుచందర్‌లాంటి హీరోకూడా 1986 చివరిదాకా తన డైరీ ఖాళీ లేదని చెప్పడం మొదలెట్టారు. కాస్త ఎక్కువ పారితోషికం చెల్లిస్తే కాల్‌షీట్లు ఎలాగో సర్దుకొంటున్నారు. నిర్మాతలు వచ్చే వరకు తప్పదం లేదు. హీరో రేటు పెంచితే, హీరోయిన్‌కూడా రేటు పెంచుతుంది. ఆ తర్వాత ఒక్కొక్కరుగా అందరూ రేట్లు పెంచేస్తుంటారు. చిత్ర నిర్మాణ వ్యయం అంతకంతకు ఇలా పెరిగిపోతూనే వుంటుంది. అయినా నిర్మాతలు చిత్రాలు తీస్తూనే వుంటారు; ఒకే నెలలోనే ఎన్నో చిత్రాలు రిలీజ్ అయ్యేసరికి కొందరు నిర్మాతలు మళ్ళీ దెబ్బ తింటారు; ఆ తర్వాత కొంతకాలంవరకు తిరిగిరారు. అంతవరకు సినిమారంగంలో మళ్ళీ దర్శక మాంద్యత, సంక్షోభం తప్పదు. ఇదంతా ఒక విషవలయమే మరి.

సిసలైన శతదినోత్సవాలు

ఇటీవల రెండుచిత్రాలు మద్రాసులో శతదినోత్సవాలు జరుపుకున్నాయి. "మాపల్లెలో గోపాలుడు" 21 కేంద్రాలలో, "ప్రెసిడెంట్" 9 కేంద్రాల్లో నూరురోజులు పూర్తి చేసుకున్నాయి. విశేషమేమిటంటే రెండు చిత్రాలలోనూ పెద్ద హీరోలులేరు, భారీ తారాగణంలేదు. రెండూ పెద్ద బడ్జెట్టులు, అంచేత చిత్ర విజయానికి విమర్శనైన ఇతివృత్తం తారాగణంకాదని నిరూపిస్తు చిత్రాలు అయినా, పెద్దసం వట్టించుకోరు. నాణ్యతనే...

ఒకేరోజు ఎన్నో చి...
విడుదల!

ఆగస్ట్ 2న దాదాచిత్రాలు వస్తాయి జరుగుతున్నాయి దండం, వంచనం, యము... దారి మరిది" వగైరా. ... చిన్న హీరోలతో తయారై... కాలం తిరుగుడులకు లేక... అందరూ తమచిత్రాలను ఒకే... దం చేయడంవల్ల లాభమేమి... ఏ టీ-పరి వియకం చేసినందు...

ఫిలి...

లకు పట్టికగల ఏమిటో ... తెలియదా? తెలిసికూడా ఈ... ఎందుకు? తెలిసిచేసే పొరపాట... సినిమా రంగంలో తప్పదామ...

"సంసారం ఓ సంగీ...

నవత కృష్ణంరాజు ఉత్తమ... నిర్మాత. ఇంటెల్లిపాదీ చూసే... చిత్రాలను తీయాలన్న ... ధ్యేయం. కథతోపాటు కర్త... సంగీతంకూడా ఉండాలి ... మనిషి. ఎన్నో చిత్రాలు ... కొన్నిటివల్ల లాభాలొచ్చాయి... వల్ల నష్టమొచ్చింది. అయి... బాక్సాఫీస్ మసాలాలకు లొం... బాయకవంగా చిత్రాలు తీయ... నంస్థ పేరును కాపాడుకుంటూ... ఈ నవతాబాచిత్రం 'సంసారం... ఎప్పుడో పూర్తయి విడుదల... చిత్రం, చంద్రమోహన్ ... రోజాలు కార్మిక్ అడ్వాన్ చేయ... వల్ల చిత్ర నిర్మాణం కొన్నినె... వర్దాయి. పెట్టుబడికి తెచ్చుకు... పెరిగాయి. పేరుకి సినిమే... సినిమా ప్రొడ్యూసర్స్ గిల్డ్ అవి... గానీ; నిర్మాతలంగో కుప... వారెవరూ లేరు,

"మాపల్లెలో గోపా...
శతదినోత్సవ వేడు...

మద్రాసులోని ఉడ్‌ల్యాండ్ గార్డెన్‌లో 'మాపల్లెలో గోపా... దినోత్సవ వేడుకలు ఇటీవల జరిగాయి. ప్రముఖ సినీనటి...

మీ సైకిళ్ళకు, సైకిల్‌రిక్షాలకు, లూనా, హీరోమెజస్టిక్
సువేగా, టి. వి. ఎస్, బజాజ్-M 50
మోపెడ్లకు వాడండి
నాణ్యమైన, చక్కని
పంకజ్
టైర్లు, ట్యూబులు
—పూర్తి గ్యారంటీతో లభించును—
నెల్లూరు టౌన్ డీలర్లు
రెక్స్ సైకిలు కంపెనీ, చిన్నబజార్
ఆంధ్రప్రదేశ్ సైకిలు స్టోర్స్, పెద్దబజారు
సురేష్ ఆటోమోబైల్స్, ట్రంకురోడ్డు
సత్యసాయి భాస్కర సైకిలుషాపు, ట్రంకురోడ్డు
శ్రీ సత్యనారాయణ ఆటోమోబైల్స్, ట్రంకురోడ్డు

నెల్లూరులో ఇల్లు అమ్మబడును
నెల్లూరుటౌన్, వేదాయపాళెం రైల్వేగేటుకు దగ్గరలో 60 ... జాల స్థలం, అందులోని 45 అంకణాల కట్టుబడి, 12 ... లుగా బాడుగకు ఇవ్వగల ఇల్లు అమ్మబడును.
వివరాలకు—
PHONE : 5...

నెల్లూరు రచ్చబండ

విహార్శకుడు

శ్రీనివాసులురెడ్డి

రెవిన్యూమంత్రి శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి 8 తేది ఉదయం వస్తున్నారు. వెంకటగిరి, రాపూరులలో పలు కార్యక్రమాలలో పాల్గొని అదే సాయంత్రం హైదరాబాదు ఎక్స్‌ప్రెస్ ఎక్కుతారు.

కలెక్టరు విచారించాలి!

నాయుడుపేట సమితి 29 తేది సమావేశాన్ని గూర్చి ఇద్దరు సభ్యుల సస్పెన్షన్‌ను గూర్చి కలెక్టరుగారు స్వయంగా విచారణ జరపటం బాగుంటుంది. అధికార దుర్వినియోగం, వివాదాస్పదం కావటంవల్లనే ఈ విధంగా కోరవలసి వస్తున్నది.

29 తేది సమావేశంలో నాయుడుపేట గ్రామసర్పంచ్ శ్రీ చదలవాడ కృష్ణమూర్తి, నెలబల్లి సర్పంచ్ శ్రీ కళత్తూరు రామయ్య అభ్యర్థిత్వాలను సమితి సభ్యులు వేలకొద్దీ ఖర్చుపెట్టిన సమితి భవనం ప్రారంభోత్సవ సంరంభం మీదవున్న కృష్ణమూర్తి పేరుని తొలగించి, ఎనిమిదివేల రూపాయల ఖర్చుతో సమితి సభ్యుల పేర్లనిచ్చి వేరొక ఫలకాన్ని ఎందుకు వేయాలనివచ్చింది? సమితికిచ్చిన మూడులక్షల రూపాయల లెక్కలు దుర్వినియోగం విషయాలు వచ్చి వున్నాయి. అవలే రెండు ప్రశ్నలు.

పిటీషన్ వద్ద వేదికగా సమితి సభ్యులు తయారైనారు; దానిలో సమితి అధ్యక్షుడు శ్రీ ... రెడ్డి వర్గము వారు దాచేస్తున్నట్లు మిలిటరీ పుస్తకంలో వ్రాసి సంతకంచేసి విస్మరించారట.

తదనంతరం సమయానికి సంఘాన్ని సంప్రదించకుండా నాయుడుపేటలోనే నివసిస్తూ వుండిన శ్రీ నల్లపురెడ్డి చంద్రశేఖరరెడ్డితో మాట్లాడి తనమద్దతు పొందాలని చదలవాడ కృష్ణమూర్తి వచ్చి రాయబారం చేసినందున (తర్వాతవారి పేర్లు ప్రకటనలో పేర్కొనలేకపోయారు) పోలీసు రిపోర్టుచేయటం; కృష్ణమూర్తి, కళత్తూరు రామయ్య గార్లను వారి గుండాలతో పాటు సమితి సమావేశాలలో పాల్గొనకుండా సస్పెండు చేసినట్లు 30 తేది ప్రకటన వారికి చెప్పడం జరిగింది. ప్రస్తుతం పోలీసు సమితి అధ్యక్షుని వ్యతిరేకవర్గం వారిపై జులుం ప్రదర్శిస్తున్నట్లు తెలుస్తున్నది.

సమితి అధ్యక్షుడు ఆరోజు సమావేశాన్ని నాయకత్వం చేయడానికి, ఇద్దరు సభ్యుల సస్పెండ్ చేయడానికి పోలీసు ఆర్డర్లు ఇవ్వడానికి కారణం ఏమిటి? ... మొత్తం సభ్యులు 30 మంది వుండగా తన వర్గీయులు 33 మంది వుండగా వ్యతిరేకవర్గీయులు 19 మంది. పోలీసు జులుంతో ప్రత్యర్థి వర్గం వారిని భయభ్రాంతులను చేసి తమపైన వున్న తిరుగుబాటును అణిచివేయాలనే అధ్యక్షుని వర్గంవారి ఎత్తుగడ అని వీరి ఆరోపణ.

సమావేశంలో నియమ విరుద్ధంగా వ్యవహరించిన సభ్యులను సస్పెండు చేసే అధికారం అధ్యక్షునికి వుంది; అయితే అది సమావేశంలోనే జరగాలి. కాని 29 తేది సమావేశంలో ఆ ఇద్దరు సభ్యులను సస్పెండు చేసినట్లు అధ్యక్షుడు ప్రకటించలేదు; మినిట్సు పుస్తకంలో అవకాశం ఏదైనా మార్పులు చేసి వుంచేతప్ప ఆరోజు వ్రాయలేదు; అందువల్ల వీరి సస్పెన్షన్‌కూడా నియమ విరుద్ధమే అవుతుంది.

అందువల్లనే సమితి అధ్యక్షుని చర్యలను ప్రత్యర్థివర్గంవారి ఆరోపణలను; పోలీసువారి అనవసర పీడింపులను గూర్చి కలెక్టరుగారు స్వయంగా విచారించి న్యాయం తేల్చాలని కోరుతున్నాము.

పోలీసులే చంపారా?

నెల్లూరు, అల్లాపురానికి చెందిన మల్లి రామయ్య (21) అనే యువకుణ్ణి 22 తేది ఎవరో చంపి, వేదాయపాళెం స్టేషన్ దగ్గర, రైలుకట్టపై పారేసిపోయారట. రైల్వేపోలీసులు రెండురోజులు ఎదురుచూసి, అనాధశవం క్రింద పూడ్చి పెట్టేశారట. ఆ తర్వాత రామయ్య అన్న అది హత్య కావచ్చునని కలెక్టర్‌తో మొర పెట్టుకోవడంతో; 28 తేది ఉదయం అతని శవం త్రవ్వి, తీసి పోస్టుమార్టెం జరిపించారు.

ఈ సంఘటనపై పలురకాల కథనాలు ప్రచారంలో వున్నాయి. స్పిన్నింగ్‌మిల్లు ప్రక్కన కాపురముండే జంగం సుబ్బయ్య అనే అతని ఇంట్లో, రామయ్య హైకంబండి తోలేవాడని చెప్తుండేవాడట, సుబ్బయ్య భార్యకు, రామయ్యకు చాలాకాలంనుంచి అక్రమ సంబంధం వుండేదట. అది పరీక్షించి మించి, ఇద్దరూ వీధిన పడడంతో, 21 తేది రాత్రి సుబ్బయ్య, అతని మామ పోలీసు కాని స్టేబిలుగా పనిచేస్తున్న రాఘవులు కలిసి రామయ్యను చితకబాది, అదెబ్బలకు అతను ప్రాణం కోల్పోవడంతో రైలుకట్టపై పారేసి వెళ్ళారని వదంతిగా వుంది. సుబ్బయ్య మామకూడా రిటైర్డ్ పోలీసు కానిస్టేబులట.

ఇద్దరు పోలీసులు కలిసిచేసిన హత్య కాబట్టే దీన్ని మాఫీచేయడానికి గట్టి ప్రయత్నం జరుగుతున్నదని అనుకుంటున్నారు. అయితే రైల్వేపోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎన్. డి. నాగేశ్వరరావు మాత్రం హత్య జరిగిన దాఖలాలు లేవని, సుబ్బయ్య వగైరాలో ఎవరికీ అందులో తక్కిన ఇద్దరికీ సంబంధమున్నట్లు తమ దగ్గర సాక్ష్యాధారాలు లేవని చెప్పారు.

పోలీసుస్టేషన్లో చావు

ఎస్. ఐ. సస్పెన్షన్

అల్లాపాళెంకు చెందిన బద్దమూడి వీరరాఘవయ్య (70) అనే వృద్ధుడు 30 తేది మధ్యాహ్నం వింజమూరు స్టేషన్లో చనిపోయాడట.

వీరరాఘవయ్య రక్తమ్ముడు ఒక స్త్రీ ఇంట్లో గుడ్డలు ఉతకటానికి నిరాకరించాడు. నెపంపైన అతడ్ని పోలీసుస్టేషన్‌కు పట్టుకొనివచ్చారట. అయితే కొద్దిసేపటిలోనే పోలీసులు వీరరాఘవయ్య శవం ప్రక్కనేవున్న ఆస్పత్రికి తరలించారు. అతను గుండెపోటుతో చచ్చాడని పోలీసులు చెప్తే, పోలీసు దెబ్బలకే ప్రాణం పోయిందని ప్రజలు అలజడిచేసి పోలీసు స్టేషన్‌ను చుట్టుముట్టారు, రెండురోజులు ఈసంఘటనతో వింజమూరు ఉద్రిక్తమై అట్టుడికిపోయింది. ఎస్.పి., డి.ఎస్.పి. తదితర పోలీసు అధికారులు వింజమూరు వెళ్ళి, గ్రామస్తులను శాంతపరచి, 21 తేది మధ్యాహ్నం వారి కోరికప్రకారం నెల్లూరు పెద్దాసుపత్రిలో పోస్టుమార్టం జరిపించారు. వింజమూరు పోలీస్ ఇన్‌స్పెక్టర్ గాన్‌లేషా ను సస్పెండ్ చేసినా ఎస్. పి. 2 తేది ఉత్తర్వులు జారీచేశారు.

లెక్చరర్ మీద హత్యాప్రయత్నం

నెల్లూరు వి. ఆర్. కాలేజిలో బి.ఏ. ఫైనలు ఇయర్ చదువుతున్న ఒక విద్యార్థి తనకు బోధిస్తున్న జువాలజీ లెక్చరర్ జె. వి. సుబ్బయ్యను కత్తితో పొడిచి చంపబోయాడు ... పోలీసు కస్టడీలో శ్రీ సుబ్బయ్య కోలుకుంటున్నాడట.

ఆ విద్యార్థిని కనిపెట్టలేదు, ఎవరైనా ... పరీక్షల వర్కుషీట్ల ... కలగలేదు.

గ్యాస్ గొడవ

పాత బాయిలరు కోటకు కృష్ణారావు గారి పక్కన రెడ్డి అండ్ రెడ్డి గ్యాస్ ఏజన్సీ అప్పగించబడింది. ఏజన్సీ వారు ఈ బాధ్యతలకు తాము ఏమాత్రం హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్‌కు వ్రాశారట. ... ఈ కొత్తఏజెంట్ ... ఏజన్సీని కొనసాగించటం వ్యయ ప్రయాసలతో కూడుకొనిపోయిందని వినియోగదార్లు బాధపడుతున్నారు.

రెడ్డి-అండ్-రెడ్డి కాని, డి. కె గాని వినియోగదార్లకు అందుబాటుగా ఏజన్సీ ఒక్కచోట వుండటం అవసరం.

ఆర్ ఎల్ రెడ్డి జయంతి

వదాన్యుడు స్వర్గీయ ఆర్వెల్ రెడ్డి జయంతి 18 తేది సాయంత్రం కస్తూ

—3వ 14వ పేజీలో

కావలెను

అకౌంట్సులో బాగా అనుభవము కలిగి తెలుగు, ఇంగ్లీషు చక్కగా వ్రాయగలిగిన అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. 10-8-85 తేదిలోగా చేరిన దరఖాస్తులే పరిశీలించబడును.

టి. రంగనాథం, మేనేజింగ్ డైరెక్టర్

సత్య సాయి ప్రా బోర్డు లిమిటెడ్

రామమూర్తినగర్ – నెల్లూరు

నెల్లూరుజిల్లా నాయుడుపేట గ్రామపంచాయతి

టెండరు నోటీసు

ఆర్. ఒ, సి, నెం 56/85 ఎ 1

